నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 20 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 20, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 8




**వందేండ్ల పండుగ**
బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవానికి హాజరైన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు స్వాగతం పలుకుతున్న విద్యార్థిని, చిత్రంలో గవర్నర్ తమిళిసై, మంత్రి అనసూయ సీతక్క తదితరులు



# చలో.. ఖేలో..

## ప్రతి డివిజన్‌కు రూ.2 లక్షల క్రీడా సామగ్రి





- సమ్మర్ క్యాంపుల కోసం జీహెచ్ఎంసీ నిర్ణయం
- చిన్నారులు, యువతకు ప్రత్యేక శిక్షణ
- క్రీడా నైపుణ్యతను పెంపొందించడమే లక్ష్యం

సిటీబ్యూరో, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : ప్రతి ఏటా సమ్మర్‌క్యాంపులో భాగంగా వచ్చే వేసవిలోనూ చిన్నారులతో పాటు యువతలో క్రీడా నైపుణ్యతను పెంపొందించడంపై జీహెచ్ఎంసీ దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ప్రతి డివిజన్‌కు రూ.2 లక్షల క్రీడా సామగ్రి ఆయా సమ్మర్ క్యాంపులు నిర్వహించే క్రీడా ప్రాంగణాలకు అందజేయనున్నారు. ఈ మేరకు సామగ్రి కొనుగోలుపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. క్రికెట్, షటిల్, బ్యాడ్మింటన్, క్యారమ్, చెస్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, స్కేటింగ్, టెన్నిస్, టెబుల్ టెన్నిస్ తదితర క్రీడా సామగ్రిని సిద్ధం చేస్తున్నారు. సమ్మర్ కోచింగ్ క్యాంపు -2024లో 6 సంవత్సరాల వయస్సు నుంచి 16 సంవత్సరాల చిన్నారులకు వివిధ క్రీడలపై శిక్షణ ఇవ్వనున్నారు. డివిజన్‌కు క్రీడా సామగ్రి, సమ్మర్ క్యాంపులపై త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నామని అధికారులు తెలిపారు.

# ఓటరు సేవలో పోస్టల్

**రాష్ట్ర వ్యాప్తంగా 58 లక్షల ఎపిక్ కార్డుల అందజేత**

**ఎన్నికల సంఘంతో కలిసి సేవలు అందిస్తున్న పోస్టల్ శాఖ**




సిటీబ్యూరో, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): ఎన్నికల సంఘం అధికారులతో కలిసి పోస్టల్ శాఖ ఓటర్లకు సేవలందిస్తున్నది. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీకి పోస్టల్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నది. అత్యంత పారదర్శకంగా పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతూ గత ఏడాది 3, 36, 747ల మందికి ఎపిక్‌కార్డులను అందజేశారు. ఈ ఏడాది జనవరి 23 నుంచి నవంబరు 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 54,64,851ల మందికి ఎపిక్ కార్డులను పంపిణీ చేసినట్లు పోస్టల్‌శాఖ అధికారులు తెలిపారు. మొత్తం 58,01,598 మందికి ఎపిక్ కార్డులను అందజేసినట్లు చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎపిక్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా పోస్టల్‌శాఖ సేవలపై రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి వికాస్‌రాజ్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# భూ కబ్జాలను ఉపేక్షించొద్దు

**హెచ్ఎండీఏ భూములను పరిరక్షించండి**



- క్షేత్ర స్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- అవసరమైతే స్థానిక పోలీసుల సహకారం తీసుకోవాలి
- హెచ్ఎండీఏ కమిషనర్ దానకిశోర్
- హెచ్ఎండీఏ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష

5

# హామీలు అమలు చేయకుంటే ప్రభుత్వాన్ని నిలదీస్తాం

**కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి**



- అన్ని వర్గాల ప్రజల అండతోనే విజయం
- గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

8

- ఓవైపు నిరసనలు.. మరోవైపు సదస్సులు
- టీఏటీయూ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సదస్సు
- 600 మందికిపైగా తరలివచ్చిన ఆటో డ్రైవర్లు
- బీఎంఎస్ ఆధ్వర్యంలో బస్సు భవన్ వద్ద ధర్నా
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

4




సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు భారీగా తరలివస్తున్న ఆటో కార్మికులు

# మా పొట్ట కొట్టొద్దు

**కదం తొక్కిన ఆటో డ్రైవర్లు**